క్లుప్తంగా

దళితబంధుతో ఆర్థికాభివృద్ధి సాధించాలి


యూనిట్‌ను ప్రారంభిస్తున్న బండ శ్రీనివాస్

హుజూరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన లబ్ధిదారులకు పథకం ద్వారా మంజూరైన యూనిట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

తిమ్మాపూర్: మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సింగిల్‌విండో చైర్మన్ రాధాకిషన్‌రావు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఖమ్మం కృష్ణ శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు చెక్కులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వట్టే రాజయ్య, పడాల సంతోష్, పప్పు నర్సయ్య, వెంగళ ఎల్లేష్, మావురపు రాజేందర్, గుంటి సంపత్, మహ్మద్ సలావోద్దీన్, గోద శ్రీనివాస్, ఆకుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌లో అర్హుల పేర్లు నమోదు


పేర్లు నమోదు చేస్తున్న అధికారులు

గంగాధర: మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో శుక్రవారం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమానికి అర్హులైన వారి పేర్లను అధికారులు నమోదు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పంజాల లక్ష్మీ, ఎంపీటీసీ గంగాధర భాగ్యలక్ష్మీ, వార్డు సభ్యులు, రమేశ్, బాపురెడ్డి పలువురు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన అడిషనల్ డీఆర్‌డీవో


నర్సరీని పరిశీలిస్తున్న సంధ్యారాణి

శంకరపట్నం: మండలంలోని తాడికల్, వంకాయగూడెం,గొల్లపల్లి, కొత్తగట్టు గ్రామాల్లో నర్సరీలు, మొక్కల పెంపకం పనులను అడిషన్ డీఆర్‌డీవో సంధ్యారాణి పరిశీలించారు. నర్సరీల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలను పెంచాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బషీరొద్దీన్, ఏపీవో శారద, కార్యదర్శులు ఉన్నారు. వంకాయగూడెం గ్రామ పంచాయతీలో అంబుడ్స్‌మెన్ లక్ష్మినారాయణ ఉపాధిహామీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ శివారులోని కంపోస్టు షెడ్డు వివరాలు నమోదు చేసుకున్నారు.

సంక్రాంతి వేడుకలు


ముగ్గుల పోటీల్లో విద్యార్థులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ముగ్గులు, పతంగుల పోటీల్లో పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణ విభాగ అధికారి డాక్టర్ ఎస్.శశికళ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు , మెకానికల్ ఇంజనీరింగ్, హ్యుమనిటీస్ అండ్ సైన్స్ విభాగ అధ్యాపకులు, విద్యార్థి సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకునేదెన్నడో..?

- పల్లె ప్రకృతి వనాల నిర్వహణ అధ్వానం
- నిర్వహణ బాధ్యతలు ఈజీఎస్ నుంచి జీపీలకు బదలాయింపు
- ప్రకృతి వనాల గేట్లకు తాళం, తుప్పుపడుతున్న ఆటవస్తువులు
- నీరులేక ఎండుతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు, పంచాయతీ పాలక వర్గాలు, ప్రజాప్రతినిధులు

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల నిర్వహణ అధ్వానంగా ఉంది. రెండేళ్ల పాటు ఈజీఎస్ ఆధ్వర్యంలో నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు అప్పగించడంతో నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఆరు నెలలుగా పట్టించుకోకపోవడంతో పిచ్చిమొక్కలు, గడ్డి, చెత్తాచెదారంతో నిండిపోయాయి. మండలంలోని 17 గ్రామాల్లో 2020–21 సంవత్సరంలో 19 పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. ఈ వనాల్లో 46 వేల మొక్కలు నాటారు. గుంతలు తీసినందుకు, నిర్వహణ చార్జీల కింద అధికారులు సుమారు రూ.14.32 లక్షలు ఖర్చు చేశారు. నిధులు రెండేళ్ల వరకు వినియోగించారు.

- పల్లెప్రకృతి వనాల గేట్లకు ప్రస్తుతం తాళాలు వేశారు. ఆరు నెలలుగా తాళాలు తీయకపోవడంతో చెత్తాచెదారం నిండింది.
- నీరుపట్టేవారు లేక నాటిన మొక్కలు దాదాపు ఎండిపోయే దశలో ఉన్నాయి. మండల, జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ కరువైంది.
- రెండేళ్లపాటు ఈజీఎస్ ఆధ్వర్యంలో అధికారులు వాచర్‌ను ఏర్పాటు చేశారు. ప్రకృతివనాలు పరిశుభ్రంగా ఉండేవి. పచ్చని మొక్కలు కళకళలాడేవి ప్రస్తుతం ఎండిపోయే దశలో ఉన్నాయి.
- ఆరు నెలల నుంచి ప్రభుత్వం ఈజీఎస్ నుంచి గ్రామ పంచాయతీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. అప్పటి నుంచి నేటి వరకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పల్లెప్రకృతి వనాలవైపు చూసిన దాఖలాలు లేవు. ప్రకృతి వనాల్లో చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేసి ఆటవస్తులు తుప్పుబడుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులు, జీపీ పాలకవర్గాలు స్పందించి ప్రకృతి వనాలను అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.



చిగురుమామిడిలో పల్లెప్రకృతి వనం గేటుకు తాళం


నీరుపట్టేవారు లేకపోవడంతో ఎండిపోతున్న మొక్కలు

వినియోగంలోకి రాలేదు



గ్రామంలోని శ్మశానవాటిక వద్ద ఏడు గుంటల స్థలంలో పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేసి దాదాపు 850 వరకు మొక్కలు నాటాం. ఈజీఎస్ నుంచి గ్రామ పంచాయతీకి బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి వర్కర్‌ను ఏర్పాటు చేశాం. వర్కర్ అనారోగ్యానికి గురికావడంతో పదిహేను రోజులుగా మొక్కలకు నీరు పట్టడంలేదు. ఇంకా వినియోగంలోకి తీసుకురాలేదు.

– సన్నీల్ల వెంకటేశం, సర్పంచ్, గాగిరెడ్డిపల్లి

ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా నిర్వహణ



ఊరి చివర ఆర్అండ్‌బీ రహదారి పక్కన ఉన్న కోతి బొమ్మవద్ద శ్మశానవాటిక పక్కనే నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశాం. దాదాపు 30 గుంటల స్థలంలో ఏర్పాటు చేసిన స్థలంలో దాదాపు 2,500 మొక్కలు నాటాం. నిర్వహణ బాధ్యతలు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చూసుకుంటున్నాడు.

– బోయిని శ్రీనివాస్, సర్పంచ్, ఓగులాపూర్

ప్రకృతి వనాలను సందర్శిస్తాం



పల్లె ప్రకృతి వనాల్లో రెండేళ్ల పాటు ఈజీఎస్ కింద వాచర్‌లను ఏర్పాటు చేసి వేతనాలు ఇచ్చాం. ఇప్పుడు ఈజీఎస్‌కు ఎలాంటి సంబంధంలేదు. గ్రామ పంచాయతీలు నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలి. మొక్కలు ఎండిపోతే వారిదే బాధ్యత, పరిహారం కూడా వసూలు చేస్తామని చెప్పాం. త్వరలో ప్రకృతి వనాలను సందర్శిస్తాం.

– నర్సయ్య, ఎంపీడీఓ, చిగురుమామిడి

క్రీడా సమాచారం

నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

మానకొండూర్: మానకొండూర్ మండలం దేవంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మానకొండూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 14, 15, 16వ తేదీల్లో నిర్వహించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకే పోటీలు ప్రారంభవుతాయని, వెంట ఆధార్‌కార్డు తెచ్చుకోవాలని నిర్వాహకులు కార్తీక్, ప్రసాద్ తెలిపారు. వివరాలకు 78930143821, 961898686 నంబర్లు సంప్రదించాలని కోరారు.

నియామకం, కమిటీలు

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు


నియామక పత్రం అందిస్తున్న నాయకులు

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి, బిజిగిరి షరీఫ్, పాపయ్యపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ కమిటీలు నియమించారు. మాచనపల్లి, బిజిగిరిషరీఫ్, పాపయ్యపల్లి అధ్యక్షులుగా వేల్పుల ప్రశాంత్, గోసేటి నాగభూషణం, వజ్జాపల్లి సంతోష్ ఎన్నికయ్యారు. నాయకులు తదితరులున్నారు.

స్వర్ణకార సంఘం నూతన కమిటీ

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణ, మండల స్వర్ణకార సంఘం నూతన కమిటీని శుక్రవారం బ్రహ్మంగారి దేవాలయ ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుగ్గిళ్ళ రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల రమేశ్, గౌరవధ్యక్షుడిగా కొండపాక నరసింహాచారి, కోశాధికారిగా కందుకూరి విశ్వప్రసాద్, ఉపాధ్యక్షుడిగా పొన్నోజు సుధాకర్, సహాయ కార్యదర్శిగా తిప్పర్తి శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా ఆకోజు వీరాచారి, ముఖ్య సలహాదారుడిగా పెందోట ప్రకాశం, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, దామోదర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవీందర్, కిషన్ ఎన్నికయ్యారు, అనంతరం ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా మన్మయ సంఘ గౌరవ అధ్యక్షుడు రావుల వేణు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు.

ఆధ్యాత్మికం

వైభవంగా కల్యాణ మహోత్సవం


జమ్మికుంట: గోదారంగనాథస్వామి కల్యాణం


శంకరపట్నం: నియామక పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


జమ్మికుంట: విరాళం అందజేస్తున్న దాతలు

జమ్మికుంట: పట్టణంలోని గీతామందిర్‌లో ధనుర్మాస ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదా రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సంతోష్‌కుమారచార్యుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పట్టణానికి చెందిన పలువురు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పురం వైకుంఠం, గర్రెపల్లి సతీష్, చిదురాల శ్రీనివాస్, యాంసాని రాజశేఖర్, మురికి కొండయ్య, జనార్ధన్‌రెడ్డి,శివశంకర్ భక్తులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెలిచాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాయలంలో శుక్రవారం శ్రీ గోదాదేవి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు, సర్పంచ్ సరోజన, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ కవిత, భక్తులు, గ్రామస్తులున్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో శుక్రవారం శ్రీ గోదా రంగనాథస్వామి కల్యాణం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణం జరిగే ప్రాంగణంలోకి తీసుకొచ్చారు. పలువురు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. కల్యాణ విశేషాలను వేద పండితులు భక్తులకు వివరించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. విరాళాలు అందిచిన భక్తులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామంలో దాతల సహకారంతో పోచమ్మ గుడినిర్మిస్తున్నామని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన తాటికంటి అశోక్ రూ.10,121, శనిగరపు కొంమురయ్య రూ.10,116 విరాళం అందజేశారు. గుడి నిర్మాణానికి భక్తులు సహకరించాలని కోరారు. కమిటీ సభ్యులు రాజేశ్వర్‌రావు, రాజమల్లు, రమేశ్, తిరుపతిరెడ్డి, నాగరాజు, అశోక్, కుమారస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మున్సిపల్ పరిధిలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి పొన్నగంటి రాము రూ.11,116, రామిడి సంజీవరెడ్డి రూ.5,000, ఏబూసి శ్రీనివాస్ రూ.1,116, బొంతల సత్యానారాయణ హిమ్మత్‌నగర్ రూ.10,116, ఆకుల అశోక్ రూ.10,001 విరాళం అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మత్స్యగిరీంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా సాగి మలహాల్‌రావు

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా సాగి మలహాల్‌రావును నియమిస్తూ దేవదాయశాఖ అదనపు కమిషనర్ క్రిష్ణవేణి ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మలహాల్‌రావుకు అందజేశారు. ఆలయ కమిటీ ధర్మకర్తలుగా సుగుణాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తిరుపతి, సంపత్, సునీత, తిరుపతిరెడ్డి నియామకమయ్యారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ. రామకృష్ణారావు, జెడ్పీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, విండో చైర్మన్ సంజీవరెడ్డి, సర్పంచులు కిషన్‌రావు, రంజిత్‌రావు, వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వీరస్వామి పాల్గొన్నారు.

రైతుబీమా ప్రొసీడింగ్ పత్రాలు అందజేత


ప్రొసీడింగ్ పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు వివిధ కారణాలతో మృతి చెందారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన రైతుబీమా రూ.5 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారి కుటుంబ సభ్యులకు ఇంటింటికీ వెళ్లి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటుందని, రైతు చనిపోయినా కుటుంబాన్ని బీమా ద్వారా ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, నాయకులు బాలాగౌడ్,శ్రీనివాస్,రాజిరెడ్డి, నర్సయ్య పలువురు పాల్గొన్నారు. మండలంలోని బూరుగపల్లిలో శుక్రవారం వైద్య సిబ్బంది నిర్వహించిన కంటి వెలుగు మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి


మన ఊరు మనబడి పనులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

ఇల్లందకుంట: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో నిర్మిస్తున్న కేజీబీవీ నూతన భవన నిర్మాణ పనులను శుక్రవారం అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరాములపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మనఊరు మనబడి పనులపై సంతృప్తి వ్యక్తం చేసి పెండింగ్ పనులు తక్షణం పూర్తి చేయాలని ఏఈని ఆదేశించారు. అసంపూర్తిగా అంగన్వాడీ భవన పనులు పూర్తి చేయాలని సర్పంచ్ మొగిలికి సూచించారు. రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు శాఖల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు, మల్లారెడ్డి, సర్పంచ్ కంకణాల శ్రీలత, డాక్టర్ తులసీదాస్, ఎస్‌వో రమాదేవి పాల్గొన్నారు.

కంటి వెలుగు మాక్ డ్రిల్


చొప్పదండి మార్కెట్ యార్డులో మాక్ డ్రిల్ పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

హుజూరాబాద్: హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కంటి వెలుగు మాక్ డ్రిల్ నిర్వహించారు. హుజూరాబాద్‌లోని 28వ డివిజన్ కంటి వెలుగు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమాఅగర్వాల్ పరిశీలించారు. దృష్టిలోపం ఉంటే పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేయడం, కార్యక్రమం విజయవంతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి శ్యామ్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిత్, వెంకటేశ్వర్లు, సదానందం, సత్తయ్య పాల్గొన్నారు.

చొప్పదండి: చొప్పదండి మార్కెట్ యార్డులో నిర్వహించిన కంటివెలుగు మాక్ డ్రిల్‌ను డీఎంఅండ్‌హెచ్‌వో జువేరియా, డీఐవో సాజీదా, చొప్పదండి మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను కల్పించాలని సూచించారు. ఎంపీడీవో స్వరూప,మెడికల్ అధికారి రమాదేవి, మున్సిపాల్ మేనేజర్ డి.ప్రశాంత్, సీహెచ్‌వో ప్రసాద్, కౌన్సిలర్ శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సైదాపూర్: ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు ఏర్పాట్లను కార్యక్రమం మండల ఇన్‌చార్జి వైద్యుడు నాగేశఖర్, మండల ప్రత్యేకాధికారి రాజమనోహర్‌రావుతో కలిసి పరిశీలించారు. సైదాపూర్, రాంచంద్రాపూర్ గ్రామాల్లో కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీణవంక: కంటి వెలుగు విజయవంతం చేయాలని జిల్లా సహాయ పాలనాధికారి(శిక్షణ)వస్దల్‌టోపో అన్నారు. మండలంలో కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించారు. విస్తృతంగా ప్రచారం చేసి, అందరికి సమాచారం అందేలా చర్యలు చేపట్టాలని యాదేశించారు. అనంతరం వీణవంకలో దళితబంధు పథకం మొదటి విడత యూనిట్లను పరిశీలించారు. లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. జిల్లా డిప్యూటీ సీఏవో శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి పవన్‌కుమార్, ఎంపీడీవో ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

జమ్మికుంట: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్ నవీన్‌కుమార్, ఎంపీడీవో సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని వావిలాల, విలాసాగర్ గ్రామాలలో కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు.అంధత్వ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని వైద్యధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సూచించారు.

నిధులు మంజూరు

సైదాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఈజీఎస్ ద్వారా రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేయించారని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీ ప్రత్యేక దృష్టి సారించారని, నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ ఇంటి నంబర్లపై విచారణ

సాక్షి ఎఫెక్ట్


విచారణ జరుపుతున్న మున్సిపల్ అధికారులు

చొప్పదండి: ఇంటి నంబర్ల కేటాయింపులో అవకతవకలపై 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించారు. ఆరోవార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగారాజు, మున్సిపల్ కమిషనర్, మేనేజర్ సంబంధిత అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారులను తప్పుతోవ పట్టించిన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ఇంటి నంబర్ రద్దుకు నోటీసులు పంపించామని, రెండోసారి నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ విషయంపై పలువురు ఫిర్యాదు చేయడంతో అధికారులు సమాచారం అడిషనల్ కలెక్టర్‌కు తెలియజేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, మేనేజర్ ప్రశాంత్‌కుమార్, ఆర్ఐ రవీందర్ పలువురు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో లాభాలు


ఆయిల్ పామ్ మొక్కలు నాటుతున్న ప్రదీప్‌రెడ్డి

మానకొండూర్‌రూరల్: ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఊటూర్ సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్‌లో హార్టికల్చర్ డివిజనల్ అధికారి స్వాతి ఆధ్వర్యంలో శుక్రవారం కూకట్ల రాజయ్య వ్యవసాయ క్షేత్రంలోని మూడు ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. పంట దిగుబడి మూడేళ్ల నుంచి ముప్పై ఏళ్ల వరకు పొందవచ్చన్నారు. ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల అర్చన, ఏడీఏ శ్రీనివాస్, వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, రవి, లోహియా, విజయ్‌భరత్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ



మానకొండూర్: మండలంలోని గంగిపల్లి గ్రామంలో నూనె కుమారస్వామి ఇటీవల మృతి చెందగా రెండు లక్షల బీఆర్ఎస్ ఇన్సూరెన్సు చెక్కును ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం రాత్రి అందజేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సుడా చైర్మన్ జీవీ రామక్రిష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ మాశం షాలిని, రొడ్డ పృథ్విరాజ్, సొసైటీ డైరెక్టర్ రంజిత్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల ప్రదీప్‌రావు, మూల కర్ణాకర్, కొంరెల్లి తదితరులు పాల్గొన్నారు.